

# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

సోమవారం 11, మార్చి 2024 | తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా

## హార్మోన్ల సమతుల్యత కీలకం..

# డా.కావ్యచంద్

**నేలకొండపల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి**



మనిషి సంపూర్ణ ఆరోగ్యానికి శరీరంలోని హార్మోన్ల సమతుల్యత కీలకమని ప్రముఖ ఎండో క్రైనాలజిస్ట్, మహిళా ఫిజీషియన్ డా.కావ్యచంద్ యాలమూడి అన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో నిర్వహించిన వైద్య శిభిరంలో వైద్య సేవలు అందించేందుకు వచ్చిన డా.కావ్య చంద్ ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా ఓపీలు చూశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు తమ ఆరోగ్యాన్ని కాపాడు కోవాలని సూచించారు. ప్రధానంగా మానవుని ఆరోగ్యంలో అత్యంత ముఖ్యమైన హార్మోన్ల సమస్యలు తలెత్తకుండా చూడాలని అన్నారు. మహిళలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు ఖమ్మంలోని కావ్య హాస్పిటల్స్‌లో ఆధునిక వైద్య సేవలు అందిస్తున్నామని అన్నారు. ఎలాంటి సమస్య ఉన్నా తమ హాస్పిటల్‌లో సంప్రదించ వచ్చుని అన్నారు.

**విజయవంతంగా 15వ వైద్యశిభిరం..**

సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు నూతక్కి గంగాధరరావు (ఎన్జీఆర్) సేవా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో నిర్వహించిన 15వ నెల వైద్య శిబిరం సంపూర్ణంగా విజయవంతమైంది. ఈ వైద్య శిబిరంలో 206 మంది రోగులకు ప్రముఖ వైద్యులు డాక్టర్ యాలమూడి కావ్యచంద్, డాక్టర్ కంఠమనేని రాజకుమార్, డాక్టర్ హస్నాద్ బాబా ఎంబిబిఎస్, రోగులకు వైద్య సేవలు అందించారు. షుగర్, బీపీతో పాటు ఇతర సాధారణ జబ్బులకు వైద్య సేవలు అందించారు. ఖమ్మం శరత్ మాక్సిజన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా అమెరికన్ బయో కెమికల్ రీజనల్ మేనేజర్ నార్నే వెంకట ప్రసాద్ రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం ఎన్జీఆర్ సేవా కమిటీ కన్వీనర్ ఏటుకూరి రామారావు మాట్లాడుతూ సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో ఉద్యమాలకే పరిమితం కాకుండా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తూ రాష్ట్ర, జిల్లా, మండల వ్యాప్తంగా పేదలకు అండగా నిలుస్తున్నామన్నారు. అందులో భాగంగా గత 15 నెలలుగా ఎన్జీఆర్ సేవా కమిటీ ఆధ్వర్యంలో నేలకొండపల్లి మండలంతో పాటు పరిసర ప్రాంత ప్రజలకు బీపీ షుగర్ తో పాటు ఇతర సాధారణ జబ్బులకు, కంటి సమస్యలకు వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. ప్రతి నెల 200 మందికి పైగా వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ఈ వైద్య సేవలను ప్రతినెల అవసరమైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్య శిబిరం నిర్వహణకు గాను అవసరమైన ఆర్థిక సహకారాన్ని, ఇతర సేవలను అందిస్తున్న ప్రతి ఒక్కరికి ఆయన పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. రానున్న కాలంలో సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ వైద్య శిబిరంలో గ్రామీణ వైద్యులు, బండి పుష్పలత, బి నాగేశ్వరరావు, తానీషా, కర్రి రఘుకుమార్, ఈగ అనిల్ కుమార్, విద్యార్థులు వైద్య సేవలకు సహక రించారు. ఈ కార్యక్రమంలో సేవా కమిటీ సభ్యులు కె.వి రామిరెడ్డి, గుడవర్తి నాగేశ్వరరావు, కట్టెకోల వెంకటేశ్వర్లు, మారుతి కొండలరావు, వల్లంచెట్ల భాస్కరరావు, కొంగర నారాయణరావు, కావ్యహాస్పిటల్స్ చైర్మన్ యాలమూడి రవీందర్, మంకెనపల్లి నరసింహారావు, ఏలూరి కోదండ రామారావు, దండా సైదారావు, అబ్దుల్ నబీ, మైకు బాబు, ఎస్.కె అబ్దుల్ రహీం, జమాల్ పాషా, కందరబోయిన నాగేశ్వరరావు, ధీరావత్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొని ఉచిత వైద్య శిభిరాన్ని విజయవంతం చేశారు.



## ఎస్సీ స్టడీ సర్కిల్

# ప్రవేశ పరీక్ష సక్సెస్

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**



ఖమ్మం జిల్లాలో ఐదు నెలల ఫౌండేషన్ కోర్సు ఉచిత రెసిడెన్షయనల్ శిక్షణ కోసం ఆదివారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఎస్సీ స్టడీ సర్కిల్ ఖమ్మం ఆధ్వర్యంలో 5నెలల పౌండేషన్ కొరకు ఉమ్మడి ఖమ్మం జిల్లానుండి మొత్తం 539 మంది నిరుద్యోగులైన డిగ్రీ పాసైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సామాజిక వర్గాలకు చెందిన అభ్యర్థులు దరఖాస్తు చేస్తుకోగా వారిలో 380 మంది అభ్యర్థులు ప్రవేశపరీక్షకు హాజరయ్యారు. 159మంది అభ్యర్థులు గైర్హాజరు అయ్యారు. ఈ మేరకు ప్రవేశ పరీక్ష విజయవంతం అయిందని ప్రిన్సిపాల్ డా.జకీరుల్లా, సాంఘిక సంక్షేమ శాఖ, (ఎస్సీ అభివృద్ధి శాఖ) డిప్యూటీ డైరెక్టర్, చీఫ్ ఆబ్జర్వర్ కస్తాల సత్యనారాయణ, హనరరీ డైరెక్టర్ సీహెచ్ వీరభద్రం తెలిపారు. ఈ పరీక్ష ఫలితాలను అతి త్వరలోనే వెల్లడిస్తామన్నారు. ఎస్సీ స్టడీ సర్కిల్ వెబ్ సైట్‌లో అభ్యర్థులు తమ పరీక్ష ఫలితాలను చూసుకోవాలని వారు తెలిపారు. ఎస్సీ స్టడీ సర్కిల్ ద్వారా నిర్వహించే ఉచిత కోచింగ్‌కు ఈ ప్రవేశ పరీక్ష ద్వారా మొత్తం 100 మందికి మెరిట్ ఆధారంగా రిజర్వేషన్ ప్రకారం ఎంపిక చేసి శిక్షణ ప్రారంభిస్తామని తెలిపారు. ఈ నెల 18వ తేదీ నుండి 2024 ఆగస్టు 17 వరకూ ఐదు నెలలపాటు శిక్షణ కొనసాగు తుందన్నారు. ఉచిత కోచింగ్‌తో పాటు వసతిని కూడా ఏర్పాటు చేశామని అన్నారు. ఎంట్రన్స్ పరీక్ష నిర్వహించిన వారిలో సాంఘిక సంక్షేమ శాఖ, (ఎస్సీ అభివృద్ధి శాఖ) డిప్యూటీ డైరెక్టర్, చీఫ్ ఆబ్జర్వర్ కస్తాల సత్యనారాయణ, ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ ప్రిన్సిపాల్ డా.జకీరుల్లా, హానరరీ డైరెక్టర్ సీహెచ్ వీరభద్రం, ఎగ్జామినేషన్ కోఆర్డినేటర్ డా.రమేష్, కుమారి, ఎన్ ప్రియాంక, జయశ్రీ, ఏ.లిఖిత తదితరులు పాల్గొన్నారు.

## పీఎంజే జ్యువెలరీ వారి బంపర్ డ్రాలో చిన్నారి పార్థ్విని వరించిన రూ.1.20లక్షల డైమండ్ పెండెంట్

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

బంగారు ఆభరణాలు వ్యాపారంలో ప్రఖ్యాతిగాంచిన పీఎంజే జువెలరీ ఖమ్మం బ్రాంచ్ ఆదివారం నిర్వహించిన లక్కీ డ్రా లో ఖమ్మం నగరానికి చెందిన చిన్నారి పార్థ్వికి రూ. 1,20,000 విలువైన డైమండ్ పెండెంట్ దక్కిందని సంస్థ నిర్వాహకులు మీడియాకు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం...పీఎంజే జ్యువెలర్స్ వారు జనవరి 20వ తారీకు స్టోర్ ఓపెనింగ్ ప్రారంభోత్సవం జరిగింది ఆ రోజు నుండి ఆరు రోజుల వరకు అనగా జనవరి 26వ తారీకు వరకు వచ్చిన ప్రతి కస్టమర్ లక్కీ డ్రా కూపన్లు లో కస్టమర్ల వివరాలు పూరించి డ్రాలో వేయడం జరిగింది సరిగ్గా నెల రోజులు తర్వాత అనగా ఈరోజు 25వ తారీకు ఫిబ్రవరి 2024 సాయంత్రం 6 గంటల సమయంలో లక్కీ డ్రా మొత్తం కస్టమర్ల పరిధిలో వారి స్టోర్లో లక్కీ డ్రా తీయడం జరిగింది ఇందులో ఖమ్మం జయ నగర్ నివాసి అడుసు మల్లి వెంకటేశ్వర్లు సుజాత కుమార్తె చిరంజీవి పార్థ్వి లక్కీ డ్రా విజేతగా గెలుపొందారు. లక్కీ డ్రా లో గెలుచుకున్న వస్తువు సుమారు ఒక లక్ష ఇరవై వేల రూపాయలు విలువ కలిగిన డైమండ్ పెండెంట్ సినీ హీరో మహేష్ బాబు కుమార్తె సితార చేత ఎంపిక చేయబడిన డైమండ్ పెండెంట్ ఉచితంగా ఇవ్వబడిందని అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఖమ్మం పట్టణ మహిళలు మరియు పీఎంజే స్టాఫ్ స్టోర్ మేనేజర్ బుగ్గినేని రాజశేఖర్ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన పట్టణ మహిళ కస్టమర్లు అందరూ హర్షద్వానాలతో శుభాకాంక్షలు తెలియపరిచారు.